వాయిస్ టుడే Special
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మనసేత్రం
Follow
ఆదివారం, 18 ఆగష్టు, 2024
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD






వ్యాసకర్త
మిడివెళ్లి సంతోష్,
సీనియర్ జర్నలిస్ట్
9676036800

"బలవంతుల పాలనలో పాలితులు ఎప్పుడు పీడితులే అంటారు. ఆనాథిగా అనగారిన వర్గాలను, అణిచివేస్తున్న ఆధిపత్యపు పాలనను అణగదొక్కిన వీరుని వీరగాథ ఇది. "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆగస్ట్ 18, 1650 సంవత్సరం ఒక్కప్పటి వరంగల్ జిల్లా షాపూర్ లో జన్మించాడు. తల్లిదండ్రులు సర్వమ్మ, ధర్మన్న గౌడ్. పాపన్న షాపూర్ లో కోట నిర్మించిన తరువాత ఆ ఊరి పేరు ఖిలాషాపూర్ గా మారింది. చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో పాపన్న తల్లి నీడలో పెరిగాడు. "మొఘల్ సైనికులు, భూస్వామ్య దొరలు, పెత్తందార్లు, వాళ్ల తాబేదార్లు, జమీందార్ల ఆగడాలను తట్టుకోలేని పాపన్న, క్షత్రియుడే కత్తి పట్టాలెనన్న నియమాన్ని మార్చిండు. ఆకలిని, అవమానాలను, అణిచివేతలను అనుభవించిన చేతులతోనే రాజ్యాన్ని ఏలేతందుకు, దగా పడ్డ సామాన్యులను చేరదీసి, దండు కట్టిండు. మొదట్లో ఉన్నతవర్గాల గడీలను, భూస్వాములపై దాడి చేసి, ఆ సొమ్మును ఆకలితోని అలమటిస్తున్న పేదలకు పంచుతాడు. అప్పటి నుంచి పాపన్నను వీరుడిగా, పేద ప్రజలు దేవుడిగా కొలుస్తారు."

## సర్వాయి పాపన్న నిర్మాణాలు

పాపన్న కోటలను, శత్రుదుర్భేద్యమైన దుర్గాలను నిర్మించిండు. ఇప్పటికి పాపన్న ఆనవాళ్లు, కోటలు ఉన్నాయి. పశుపోషణ, వ్యవసాయం అంటే పాపన్నకు మక్కువే . కోటల నిర్మాణాలతో పాటు పెరకపల్లిలో చెరువును తవ్వించాడు. ఈ చెరువును సర్వాయి పాపన్న చెరువు అంటారు. వేలాది ఎకరాల్లో జీలుగా, తాటి, ఈత మొక్కలను నాటించాడు. కులవృత్తులను ప్రొత్సహించాడు. ఇప్పుడు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిథ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గం పాపన్న ఏలువడిలో పురుడు పోసుకున్నదే. ఇక్కడ పాపనన్న కట్టించిన ఎల్లమ్మ గుడి చాల ఫేమస్.

## పాపన్న విజయాలు

పాపన్న సబ్బండ వర్గాల మనిషి, దళిత గిరిజనులకు కూడా యుద్ధ విద్యలు నేర్పించాడు. పాపన్న దోస్తులు మంగళి మాసన్న, జక్కుల పెరుమాళ్లు, దూదేకుల పీరు, కొత్వాల్ మీరు సాహెబ్, చాకలి సర్వన్న వీళ్లంతా బహుజనులే. పిడికెడు మందితోని మొదలైన పాపన్న సైన్యం 12 వేలకు చేరుతుంది. చిన్న చిన్న సంస్థాలను ఆక్రమించి, రాజ్యాన్ని విస్తరించాడు. కరీంనగర్, మెదక్, వరంగల్, నల్గొండ ప్రాంతాల్లో సుమారుగా 20 పైన కోటలను జయిస్తాడు. పాతికేళ్ల పాటు పోరాటాలు, యుద్ధాలు చేసి భువనగిరి, భైరాన్ పల్లి, హుస్నాబాద్ లో రక్షణ స్థావరాలు ఏర్పాటు చేసి, మొఘల్ చక్రవర్తులకు ధీటుగా సైన్యాన్ని తయారు చేసుకుంటాడు. వరంగల్ కోటపైన దాడి తర్వాత పాపన్నలో ఇంకింత ఆత్మస్థైర్యం పెరుగుతుంది. ఓరుగల్లు కోట విజయం తరువాత, భువనగిరి కోటను స్వాధీనపరుచుకుంటాడు. వరుస విజయాలతో ఊపు మీదున్న సైన్యానికి ఇంకింత బలం కోసం, మంచిలీపట్నం కేంద్రంగా వ్యాపారం చేస్తున్న డచ్ వారి నుంచి పెద్ద మొత్తంలో తుపాకులు, మందుగుండు సామాగ్రి కొనుగోలు చేసి, ఆధునిక ఆయుధాలను పొగుచేసుకుంటాడు పాపన్న.

## గోల్కొండ కోటపైన బహుజన జెండ

కల్లుగీత కార్మికుడు రాజ్య పాలన చెయ్యడం ఇష్టంలేని అగ్రవర్ణ పెత్తందార్లు, 1706లో మొఘల్ పాలకులతో చేతులు కలిపి పాపన్న పై దాడి చేయడానికి మొఘల్ సేనాని రుస్తుంఖాన్ ప్రయత్నిస్తాడు. పాపన్న బలాన్ని సరిగ్గా అంచనా వెయ్యలేక వెనుకడుగు వేస్తాడు. 1707 లో ఔరంగజేబు మరణంతో బహదూర్ షా చక్రవర్తి అవుతాడు. అప్పటికే పాపన్న గౌడ్ పరాక్రమం గురించి తెలుసుకున్న ఢిల్లీ చక్రవర్తి బహదూర్ షా, గౌడ్ సాబ్ కు స్నేహ హస్తం అందించాడు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు మరణంతో ఢిల్లీ సుల్తాన్ పీఠం కోసం అన్నదమ్ములు కొట్లాడుకుంటున్నారు. ఆ సమయంలో ఢిల్లీకి అప్పట్లోనే 14 లక్షల రూపాయాల కప్పం కట్టడంతో, గోల్కొండ కోటకు అధికారికంగా రాజుగా ప్రకటిస్తాడు బహదూర్ షా. వందల ఏండ్ల కిందనే గోల్కొండ కోట మీద బహుజన జెండ ఎగరేశిండు పాపన్న గౌడ్. పేదోడు పెత్తందార్లను ఎదురించి పాలన చేయడం చాలకాలం నుంచి నచ్చని కొందరు తాబేదారులు, ఎన్నో కుట్రలు చేశారు. మొఘల్ చక్రవర్తికి పాపన్న మీద లేనిపోని పితూరీలు నూరిపోయడంతో పాపన్న సైన్యం మీదికి దండెత్తింది. ఆ పోరాటంలో పాపన్న సైన్యం ఓడిపోయింది. అవకాశం అదునుగా లేనప్పుడు తగ్గడం తెలిసిన పాపన్న, మారు వేషంలో గీతకార్మికులు ఎక్కువగా ఉన్న హుస్నాబాద్ లో తలదాచుకున్నాడు. పాపన్న జాడ కోసం ప్రతి పల్లెను జల్లెడ పడుతున్న మొఘల్ సైనికులు కల్లు మండువాలో పని చేస్తున్న పాపన్నను గుర్తించి పట్టుకున్నారు. అతని తలను నరికి ఢిల్లీ సుల్తాన్ బహదూర్ షాకు బహుమతిగా పంపారు. మొండాన్ని గోల్కొండ కోట గుమ్మానికి వేలాడదీసారని అంటారు చరిత్రకారులు. బలసినోళ్ల ధనాన్ని బక్కజీవులకు పంచుతే గిట్టనివాళ్లు బందిపోటని ముద్ర వేసారు. ఇప్పటికి పాపన్న చరిత్రను కథలుగా, పద్యాలుగా పల్లెల్లో చెబుతున్నారంటే అందరివాడనే. పెత్తందార్లపై, దోపిడి వ్యవస్థపై కొందమ సింహంల తిరుగుబాటు చేసిండు పాపన్న. ఆయన స్ఫూర్తిని బహుజనులు తీసుకోవాలి. పార్టీల జెండాలు మోస్తే పేదోళ్ల రాజ్యం ఎలా వస్తుంది. కనీసం ఆ పార్టీలు బీసీని అధ్యక్షునిగా చెయ్యలేకపోతున్నాయి. సర్వాయి పోరాటాన్ని సబ్బండ వర్గాలు వారసత్వంగా తీసుకోని పని చేసినప్పుడే బహుజన రాజ్యం వస్తుంది.

